వైద్య శిబిరం నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

చిన్న కిష్టాపురంలో వైద్య శిబిరం

'నమస్తే' కథనానికి స్పందన

గార్ల, మార్చి12: మండలంలోని చిన్న కిష్టాపురం, ఎస్టీ కాలనీలో ముల్కనూర్ పీహెచ్‌సీ సిబ్బంది మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చిన్నకిష్టాపురం, ఎస్టీ కాలనీ ప్రజలు వైరల్, విషజ్వరాలతో మంచం పట్టి ఇబ్బందులు పడుతుండగా 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'వైరల్ ఫీవర్‌తో మంచం పట్టిన ప్రజలు' కథనానికి వైద్యాధికారులు స్పందించారు. ఆయా గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి 150 మంది రోగులకు వైద్య పరీక్షలు, 65 మందికి రక్త పరీక్షలు చేశారు. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. వైద్యాధికారి వేణుమాధవ్, పీహెచ్‌వో సక్కుబాయి, హెతావో శ్రీహరి, సూపర్‌వైజర్లు పద్మ, రాధాకృష్ణ, ఏఎన్‌ఎంలు కామేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Thorrur Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Rampaka Suhasini W/o Sateesh Resident of H.No. 10-47, SC Colony, Maddirala Village, Nuthankallu Mandal of Nalgonda by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

మున్సిపాలిటి తొర్రూరు, మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిష్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల తొర్రూరు పట్టణంలోని ఖాళీస్థల సర్వే నెం. 55/1a/1/1/1/1/1/2లోని మింజంలో ఖాళీస్థల విస్తీర్ణం 100.00 చ.గ.లు సమము 83.61 చ.మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. ఏ వార్డు బ్లాకునకు సంబంధించినది కాదు. దీనికి హద్దులు తూర్పు: అమ్మినవారి భూమి, పడమర: 15 ఫీట్ ప్రపోజుడు రోడ్డు, ఉత్తరం: మైలపాక అశోక్ గారి ప్లాటు, దక్షిణం: బానోతు విమల గారి ప్లాటు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, నేరడ బాల్యతండా కాపురస్తులగు శ్రీమతి బానోత్ రాందాస్, తండ్రి : మల్సూర్, నివాసం: గ్రామం: నేరడ బాల్యతండా, మండలం: కురవి, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయదస్తేజీ నెం. 13558/2023, తేది: 27-10-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, కురవి మండలం, నేరడ గ్రామ పంచాయతీపరిధిలోని డోర్ నెం. 4-16 T-1, విస్తీర్ణం: 105.50 చ.గ.లు సమము 88.21 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: బేతమల్ల నర్సయ్య స్థలము, పడమర: ఆర్&బి రోడ్డు (చిన్న గూడూరు పోవు రోడ్డు), ఉత్తరం: నీలం నాగరాజు గృహము & దానికి చెందిన స్థలము, దక్షిణం: వి. కుమారస్వామి స్థలము.
తేది. 12-03-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, జమాండ్లపల్లి, చంద్రుతండ గ్రామ కాపురస్తులగు శ్రీ ఆంగోతు లింగ్యా, తండ్రి : సోమ్లా, నివాసం: గ్రామం: జమాండ్లపల్లి చంద్రుతండ, మండలం: మహబూబాబాద్, జిల్లా మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయదస్తేజీ నెం. 774/2024, తేది: 13-12-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమైగాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇ.నెం. 2-3-79(పార్ట్) (పాత నెం. 2-3-79), విస్తీర్ణం: 90.32 చ.గ.లు సమము 75.51 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: బుర్ర శ్రీను గృహము, పడమర: వంగ కళమ్మ గృహము, ఉత్తరం: 13 ఫీట్ల మున్సిపల్ రోడ్డు, దక్షిణం: శౌకత్ అలీఖాన్ & షేక్ జావేద్ గృహము.
తేది. 12-03-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ గ్రామ కాపురస్తులగు శ్రీమతి భార్య వసంత, భర్త: భార్య సురేందర్, నివాసం: గ్రామం: మహబూబాబాద్, మండలం: మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయదస్తేజీ నెం. 2369/2023, తేది: 28-02-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 154/A/3, 154/B/1, 154/B/3, 154/B/1/2, 154/B/2 మింజంలో L.P. No. 0008/LO/3003/ 2022 ప్రకారం ప్లాట్ నెం. 21 (పార్ట్)లోని ఖాళీ స్థల విస్తీర్ణం 138.38 చ.గ.లు సమము 115.71 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 40 ఫీట్ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్‌నెం. 12, ఉత్తరం: ప్లాట్ నెం. 21 (పార్ట్)లోని అమ్మినవారి మిగతా స్థలం, దక్షిణం: ప్లాట్‌నెం. 20.
తేది. 12-03-2024
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో కవితను మరోసారి ఆశీర్వదించండి
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్
- డోర్నకల్ జైన్‌భవన్‌లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం
- భారీగా హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, మార్చి 12: 'పార్లమెంట్ ఎన్నికల్లో మాలోత్ కవితను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలి' అని మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం డోర్నకల్‌లోని జైన్‌భవన్‌లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఎన్నో పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎంపీ కవితకు మరోసారి పార్లమెంట్ సీటు కేటాయించిందని, పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనిషి కవిత, ఎంతో మంది కార్యకర్తలకు సేవలందించారని, కార్యకర్తలకు అండగా ఉంటూ కాపాడుకుంటామన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌లోని సమస్యలను కేంద్రంతో కొట్లాడి పరిష్కరించారని, డోర్నకల్ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, పీఏసీఎస్ చైర్మన్లు చేరెడ్డి భిక్షరెడ్డి, కొండపల్లి సీతారాంరెడ్డి, కౌన్సిలర్లు పీ జనార్దన్, శరత్‌బాబు, కే రాధిక, మౌనికా జైన్, సంధ్యారాణి, కే అరుణ, మండల ఉపాధ్యక్షుడు కే సతీశ్‌కుమార్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు హైమావతి, మాజీ సర్పంచులు బీ వెంకన్న, జీ సునీత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మన్మదరావు, నాయకులు ప్యాట్నీ, వీరన్న, మధుసూదన్, బాబు, రమేశ్, నందా నాయక్, రాజునాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

వీసీలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్


వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

మహబూబాబాద్, మార్చి 12: పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నియమావళిని వివరించారు. ఓటరు టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని, ఏర్పాట్లు చేసుకోవాలని, పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు, ఆక్సిలరీ పరిధిలో ఓటు వేసే ఓటర్లకు ఆహ్వాన పత్రికలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రచించుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు, లెనిన్ వత్సవ్ టొప్పో, ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, డీఆర్డీవో పురుషోత్తం, సీపీవో సుబ్బారావు, డిప్యూటీ సీసీవో నర్మద పాల్గొన్నారు.

'చేతన' చేయూత అభినందనీయం

ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య, కవి జయరాజ్

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, కవి జయరాజ్

బయ్యారం, మార్చి 12: పేదలకు చేతన ఫౌండేషన్ అందిస్తున్న చేయూత అభినందనీయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కవి, గాయకుడు జయరాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్త పేట మాధురి టైల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 మంది వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, నలుగురు పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, మహిళలకు ఐదు కుట్టు మిషన్లు, 200 మందికి క్లాత్ సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద కుటుంబాలను ఆదుకుంటూ సేవాగుణం చాటుకోవడం అభినందనీయమన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల అనిల్, వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీగణేశ్, సురేశ్ పాల్గొన్నారు.

పీఎం మోదీకి కోటి ఉత్తరాల ఉద్యమం

చిన్నగూడూరు, మార్చి 12: సామాన్య ప్రయాణికులకు అందుబాటులో ఉండేవిధంగా ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమాన్ని మంగళవారం చిన్నగూడూరులో ప్రారంభించి 200 ఉత్తరాలను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు, సామాజికవేత్త పరికిపండ్ల అశోక్ మాట్లాడారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు కొండబత్తు ఈశ్వర్, గ్రామస్తులు రామడుగు బ్రహ్మం, చంద్రయ్య, నరేశ్, నారాయణ, శ్రీను ఉన్నారు.

మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

కేసముద్రం, మార్చి 12: మండలంలోని కోరుకొండపల్లికి చెందిన చిరుత వెంకటేశ్వర్లను మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదరుర్యులు పులి దేవేంతర్, బొట్లపల్లి సంజీవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రెండో విడుత గొర్రెలను పంపిణీ చేయాలి

గార్ల, మార్చి 12: జిల్లా వ్యాప్తంగా డీడీలు కట్టిన గొల్ల కురుమలకు రెండో విడుత గొర్రెలను పంపిణీ చేయాలని, లేకుంటే ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం(జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని గోపాలపురం సొసైటీ అధ్యక్షుడు వడ్డేపూడి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోవింద్, మండల నాయకులు జడ శ్రీను, చీర్ల వెంకన్న, ఎర్రబోయిన ఉపేందర్, మల్లయ్య, లింగయ్య, కొండల్ పాల్గొన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

గార్ల, మార్చి12: పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య పిలుపునిచ్చారు. మంగళవారం గార్లలోని వర్తక సంఘం భవనంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సూర్ణపు సోమయ్య, కందుసూరి శ్రీనివాసరావు, కవిత, రాజన్న, అలవాల వీరన్న, మండ రాజన్న, సీతారాం, మోహన్, కోటయ్య, శ్రీను పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

కేసముద్రం, మార్చి 12: మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌పై అసత్య ఆరోపణలను మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. శంకర్‌నాయక్ బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారనే తప్పుడు ప్రచారాన్ని కావాలనే కొందరు పనిగట్టుకొని చేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యేకు ప్రజల్లో ఉన్న మంచి పేరును తొలగించేందుకు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్ మానుకోటను బంగారు కోటగా మార్చారని, బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మహబూబాబాద్, మార్చి 12: విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యుడు రాయపాటి కృపాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా(యూఎస్ఏ) సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యుడే 104 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసి మాట్లాడారు. కోశాధికారి ఆకుల శ్రీకాంత్, గాంధీ దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కే గిరిజ, ఈ వాణి, వసంత తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో విడ్కోలు కార్యక్రమం

నర్సింహులపేట: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పీజీ హెచ్ఎం జానకిసుమన అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దనాగారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, గరువుల పేర్లు నిలబెట్టాలన్నారు. భవిష్యత్‌లో మంచి స్థానంలో ఉండాలని అకాంక్షించారు. ఉపాధ్యాయులు సికిందర్, రవి, లచ్చు, నగేశ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గూడూరులో పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

గూడూరు: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాంకడోత్ గోపీనాథ్ అన్నారు. మంగళవారం గూడూరు బాల, బాలికల, తీగలవేణి, అయోధ్యపురం, మచ్చర్ల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేసి మాట్లాడారు. భయం వీడి ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పధానోపాధ్యాయులు చీర భిక్షపతి, సుజాత, రవికుమార్, మంగీలాల్ పాల్గొన్నారు.

మహిళలపై వివక్ష చూపొద్దు

చిన్నగూడూరు, మార్చి 12: మహిళలపై వివక్ష చూపొద్దని జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జిల్లా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో బేటీ పఢావో' కార్యక్రమాన్ని ఎస్సై ఝాన్సీతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో రూపుమాపాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181,100, 1930ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ సౌజన్య, హెచ్ఎం రవికుమార్, సంస్థ ప్రతినిధులు సంధ్యారాణి, రాకేశ్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీకి బుద్ధి చెప్పాలి

మహబూబాబాద్ రూరల్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని కేటీఆర్‌నగర్ కాలనీలో రాజ్యాంగ పరిరక్షణపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయవాదం పేరుతో రాజ్యాంగంపై వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. సమావేశంలో సంధ్య, రాధ, సరోజన, సతీశ్, వీరన్న లక్ష్యయ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్పుతో ప్రజలకు ఇబ్బందులు

- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- వరంగల్ ఎంపీ అభ్యర్థికి మంచి మెజార్టీ అందించాలి
- మాజీ మంత్రి దయాకర్‌రావు

మాట్లాడుతున్న దయాకర్‌రావు

తొర్రూరు, మార్చి 12: రాష్ట్రంలో ప్రభుత్వం మార్పుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మూడు నెలల్లోనే ముప్పుతిప్పలు పెడుతున్నదని, అడ్డగోలు షరతులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరు ప్రజలకు అసహనం కలిగిస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం తొర్రూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి భారీ మెజార్టీ అందించేందుకు చేపట్టాల్సిన వ్యూహరచనపై దిశా నిర్దేశం చేశారు. తాను పాలకుర్తి గడ్డపైనే ఉంటానని, ఇక్కడి నుంచే మళ్లీ పోటీ చేస్తానని, తనపై నిరాధార వ్యాఖ్యలు చేస్తున్న వారిని నమ్మవద్దన్నారు. కార్యకర్తలే తన ప్రాణమని, వారి సంక్షేమమే ఊపిరిగా పని చేస్తున్నానని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు సంపూర్ణ అవగాహన లేదని, ఎండిన పంటలపై ఆమె చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదమని, దేవాదుల కాంగ్రెస్ తెచ్చిందని చెప్పడం అవగాహనా రాహిత్యమన్నారు. తాను, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కష్టపడి ఈ ప్రాజెక్టు తెచ్చామని గుర్తు చేశారు. సాగు నీటికోసం రైతుల పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తేనే ఇప్పుడు దేవాదుల నుంచి నీటి విడుదల జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో వడగళ్ల వానతో పంట నష్టం జరిగితే ఎకరాకు రూ.10వేల పరిహారం రైతులకు అందించామని, ఇప్పుడు సాగునీరు ఇవ్వకుండా అశ్రద్ధ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ఎండిన పంటలకు ఎకరాకు రూ.20వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, ధరావత్ జైసింగ్, కర్నె నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'ని సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, మార్చి 12: గ్రామీణ ప్రాంత కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్‌కే సిలార్ సాహెబ్ అన్నారు. మంగళవారం మండలంలోని అమ్మాపురంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతిరోజూ పారదర్శకంగా, రూ.272 కూలి పడే విధంగా పనులు చేయాలని, వెంట సరైన పనిముట్లు తెచ్చుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నుంచి నాయకుల బహిష్కరణ

గూడూరు, మార్చి12: బీఆర్ఎస్ నుంచి ముఖ్య నాయకులను సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో ఉండి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖానీం, మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు, కోబల్‌తండాకు చెందిన భాస్కర్, చిన్నఎల్లాపురానికి చెందిన శోభన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నామన్నారు.

మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి చేయూత

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- రూ.39.19 కోట్లతో బడ్జెట్‌కు ఆమోదం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి 12 : తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి